నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# సంగారెడ్డి

గురువారం 19 అక్టోబర్ 2023
THURSDAY, OCTOBER 19, 2023

SANGAREDDY

పేజీలు : 12
PAGES



8

- వచ్చే ఏప్రిల్ నుంచి సన్నబియ్యం పంపిణీ
- సంగారెడ్డి జిల్లాలో 3.78 లక్షల రేషన్‌కార్డుదారులకు లబ్ధి
- దొడ్డు బియ్యం తిన్న 12.35 లక్షల మంది పేదలకు ఇకనుంచి సన్నబియ్యంతో భోజనం
- ఆనందం వ్యక్తం చేస్తున్న నిరుపేదలు

## పేదలకు వరం..
# అన్నపూర్ణ పథకం

**ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా సన్నబియ్యం సరఫరా**
**ముఖ్యమంత్రి కేసీఆర్ మ్యానిఫెస్టోలో మరో పథకం**

**ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటించిన** అన్నపూర్ణ పథకం పేదలపాలిట వరంగా మారనున్నది. బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్ ఇటీవల మ్యానిఫెస్టోను ప్రకటించారు. మ్యానిఫెస్టోలో ప్రకటించిన అన్నపూర్ణ పథకంపై సంగారెడ్డి జిల్లాలోని పేదలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. దీంతో పేదల దొడ్డు బియ్యం కష్టాలు పూర్తిగా తొలిగిపోనున్నాయి. ప్రభుత్వంపై ఆర్థికభారం పడనున్నప్పటికీ సీఎం కేసీఆర్ పేదలకు సన్నబియ్యం అందుబాటులోకి తీసుకురావాలని నిర్ణయం తీసుకున్నారు. జిల్లాలోని 846 చౌక ధరల దుకాణాల్లో 3,78,789 రేషన్ కార్డులపై ప్రతినెలా 7992.77 టన్నుల బియ్యం పంపిణీ చేస్తున్నారు. సన్నబియ్యం బువ్వ పెడతామంటున్న కేసీఆర్‌ను మరోసారి సీఎంను చేస్తామని పేదలు ఆనందంగా చెబుతున్నారు.

- సంగారెడ్డి,అక్టోబర్ 18 (నమస్తే తెలంగాణ)



బీఆర్‌ఎస్‌లో చేరిన వారికి పార్టీ కండువా కప్పుతున్న మంత్రి హరీశ్‌రావు

3

# జహీరాబాద్‌లో కాంగ్రెస్‌కు షాక్

*బీఆర్‌ఎస్‌లో చేరిన ఝరాసంగం జడ్పీటీసీ వినీలానరేశ్*
*జడ్పీటీసీ వినీలానరేశ్‌కు పార్టీలోకి ఆహ్వానించిన మంత్రి తన్నీర్ హరీశ్‌రావు*



వట్‌పల్లి : పోతులబోగుడలో బీఆర్‌ఎస్‌లో చేరుతున్న వారికి కండువా కప్పుతున్న ఎమ్మెల్యే క్రాంతి కిరణ్

# సంక్షేమ పథకాలే శ్రీరామరక్ష

- అందోల్ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్
- అభివృద్ధి చూసే బీఆర్‌ఎస్‌లోకి..
- ఎమ్మెల్యే సమక్షంలో మునిపల్లి, చౌటకూర్, పుల్కల్ మండలాల కాంగ్రెస్ నాయకులు బీఆర్‌ఎస్‌లో చేరిక

6



హుస్సెల్లి చెక్‌పోస్టు వద్ద వాహన తనిఖీని పరిశీలిస్తున్న సంగారెడ్డి కలెక్టర్ శరత్‌కుమార్, ఎస్పీ చెన్నూరి రూపేశ్

# పక్కాగా తనిఖీలు చేపట్టాలి

- 24 గంటలు ప్రత్యేక నిఘా ఉంచాలి
- మహారాష్ట్ర, కర్ణాటక నుంచి వచ్చే ప్రతి వాహనాన్ని తనిఖీ చేయాలి
- సంగారెడ్డి ఎన్నికల అధికారి శరత్, ఎస్పీ చెన్నూరి రూపేశ్
- రాష్ట్ర సరిహద్దులోని హుస్సెల్లి, మల్గి గ్రామాల సమీపంలో చెక్‌పోస్టుల తనిఖీ

2

## అందుబాటులో ఉంటా..
# ఆశీర్వదించండి

- బీఆర్‌ఎస్ మ్యానిఫెస్టోతో కాంగ్రెస్ గ్యారంటీలు చిత్తు
- కేసీఆర్ హ్యాట్రిక్ సీఎం కావడం తథ్యం
- జహీరాబాద్ బీఆర్‌ఎస్ అభ్యర్థి కొనింటి మాణిక్‌రావు, నియోజకవర్గ ఇన్‌చార్జి దేవీప్రసాద్‌రావు
- జహీరాబాద్ మండలంలో జోరుగా ఎన్నికల ప్రచారం

*జహీరాబాద్‌లోనే ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి*
*అన్నివర్గాల సంక్షేమానికి బీఆర్‌ఎస్ మ్యానిఫెస్టోలో చోటు*

8



బుధవారం బుర్థిపాడు గ్రామంలో ప్రచారం నిర్వహిస్తున్న జహీరాబాద్ అభ్యర్థి మాణిక్‌రావు, ఇన్‌చార్జి దేవీప్రసాద్

**స్థానికుడిగా అందుబాటులో** ఉంటూ జహీరాబాద్ ప్రజల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషిచేస్తానని జహీరాబాద్ బీఆర్‌ఎస్ అభ్యర్థి కొనింటి మాణిక్‌రావు అన్నారు. బుధవారం మండలంలోని బుర్థిపాడు, తూంకుంట, బుచినెల్లి, సత్వార్, చెరాగ్‌పల్లి, కాశీంపూర్ గ్రామాల్లో నియోజకవర్గ ఇన్‌చార్జి దేవీప్రసాద్‌రావుతో కలిసి ఆయన ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. అందుబాటులో ఉంటానని, ఆశీర్వదించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రజలను మరోసారి మోసం చేసేందుకే అమలుకు సాధ్యంకాని హామీలు ఇస్తున్న కాంగ్రెస్ పార్టీని బొందపెట్టాలని పిలుపునిచ్చారు. బీఆర్‌ఎస్ మ్యానిఫెస్టోతో కాంగ్రెస్ గ్యారంటీలన్నీ చిత్తయ్యాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

- జహీరాబాద్, అక్టోబర్ 18